


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RN TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు: 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :114 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ గురువారం19 ఫిబ్రవరి 2026

# భారత్‌కు ఇది చరిత్రాత్మక సమయం

-: సుందర్ పిచాయ్ -భారత్ ఒక గొప్ప సాంకేతిక పరివర్తన దశలో ఉందన్న సుందర్ పిచాయ్
-దేశ భవిష్యత్తును ఏఐ నిర్దేశించబోతోందని ఉద్ఘాటన
-ప్రధాని మోదీతో భేటీ, ఏఐపై సహకారానికి చర్చలు
-గూగుల్ జెమినైకి భారత్ అతిపెద్ద మార్కెట్లలో ఒకటి అని వెల్లడి



3

# రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల..

-తెలంగాణలో రెండు స్థానాలకు ఎన్నికలు



3

10 రాష్ట్రాల్లోని 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు
ఈ నెల 26న నోటిఫికేషన్ విడుదల
మార్చి 16న ఎన్నికలు, అదే రోజు ఓట్ల లెక్కింపు

# కూటమి ప్రభుత్వంపై పోరాటం ఆగదు



3

రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి 18 రోజుల తర్వాత బెయిల్‌పై విడుదలైన వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జైలు జీవితం తనలో మరింత పట్టుదలను నింపిందని, దాన్ని తాను శిక్షగా కాకుండా ఒక శిక్షణగా భావించానని అన్నారు. అయితే, ఈ సమయంలో తాను ఎదుర్కొన్న ఏకైక ఇబ్బంది బాత్రూంలో జారిపడటమేనని, అది మినహా జైలు జీవితాన్ని పూర్తిగా ఎంజాయ్ చేశానని వ్యాఖ్యానించారు. జైలు నుంచి బయటకు వచ్చిన వెంటనే మీడియాతో మాట్లాడిన ఆయన, కూటమి ప్రభుత్వంపై తన పోరాటం ఇకపై రెట్టింపు ఉత్సాహంతో కొనసాగుతుందని స్పష్టం చేశారు.



## 27 ప్రాజెక్టులు, రూ.29,021 కోట్ల పెట్టుబడులకు

# సీఎం చంద్రబాబు ఆమోదం

ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో 22,407 ఉద్యోగాల కల్పన
'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానమే ప్రాతిపదిక కావాలన్న సీఎం
ప్రాజెక్టుల పురోగతిపై ఇకపై ప్రతినెలా సమీక్షించనున్న ముఖ్యమంత్రి
విశాఖలో దేశంలోనే అత్యుత్తమంగా 'భారత్ మండపం' నిర్మాణం

3

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, ఆమోదం పొందిన ప్రతీ ప్రాజెక్టు వేగంగా కార్యరూపం దాల్చాలని ఆయన అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన 15వ రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో రూ.29,021 కోట్ల విలువైన 27 ప్రాజెక్టులకు ఆమోదముద్ర వేశారు. ఈ భారీ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 22,407 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి.



# కల్తీ నెయ్యి అంశంపై చర్చకు సిద్ధం...

**ఆధారాలు ఉంటే అసెంబ్లీలో చర్చకు రండి: అనిత**

రసాయనాలతో నెయ్యి తయారు చేశారని సిట్ రిపోర్ట్ ఇచ్చిందన్న అనిత
పింక్ డైమండ్ పేరుతో గతంలో సభా సమయం వృథా చేశారని మండిపాటు
సాక్షిలో రాసే విషయాలనే వైసీపీ నేతలు మాట్లాడుతుంటారని ఎద్దేవా



3

# తిరుమల లడ్డూపై శాసనమండలిలో చర్చించాలి

-బొత్స సత్యనారాయణ
-ఇందాపూర్, హెరిటేజ్‌పై చర్చించాల్సిందే అని డిమాండ్
-వాస్తవాలను తేల్చడానికి చర్చకు రావాలన్న బొత్స



3

# డ్రగ్స్‌ను అరికట్టడంలో కూటమి ప్రభుత్వం విఫలమైంది

గంజాయిపై ఉక్కుపాదం మోపాలని సీఎం చంద్రబాబుకు డిమాండ్
బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని విజ్ఞప్తి

2



# బొత్స సత్యనారాయణ పట్టు కోల్పోయారు: నారా లోకేశ్

తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంపై మండలిలో చర్చకు పట్టుబట్టిన వైసీపీ
వైసీపీ తీర్మానాలను డిస్మిస్ చేసిన మోషెన్ రాజు అసెంబ్లీలో చంద్రబాబు అబద్ధాలు చెబుతున్నారన్న బొత్స



2

ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో తిరుమల నెయ్యి కల్తీ వ్యవహారంపై చర్చకు వైసీపీ మళ్లీ పట్టుబడుతోంది. నిన్న ఈ విషయమై వైసీపీ తీర్మానం ఇవ్వగా మండలి ఛైర్మన్ మోషేన్ రాజు తిరస్కరించారు. నేడు కూడా అదే సీన్ రిపీట్ అయింది. ఇందాపూర్, హెరిటేజ్ నెయ్యి సరఫరాపై చర్చకు తీర్మానాన్ని ఇవ్వగా మోషేన్ రాజు డిస్మిస్ చేశారు.

# సుమన్‌ను బేషరతుగా విడుదల చేయాలి

క్యాతన్‌పల్లి మున్సిపాలిటీని కైవసం చేసుకునే కుట్రలో భాగమే ఈ అరెస్ట్ అని ఆరోపణ
అధికార పార్టీకి కొందరు పోలీసులు తొత్తులుగా మారారని విమర్శ

2



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు



బాపట్ల జిల్లా రేపల్లె ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామానికి చెందిన టి.ప్రకృతాంబ మరియు అమృతలూరు మండలం గోవాడ గ్రామానికి చెందిన అమృతలూరి జ్యోతి లు అనారోగ్యంతో ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్స లు చేయించుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం లెటర్ ఆఫ్ క్రెడిట్ మంజూరు చేయాలని కోరుతూ వారి బిల్లులను వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు.దీనిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మొత్తం మంజూరయ్యాయి.

టి.ప్రకృతాంబ కు రూ 2,70,768 లు,అమృతలూరి జ్యోతి కి రూ 1,79,198 లు ఇద్దరికీ కలిపి మొత్తం రూ 4,49,966 లు మంజూరు చేయబడింది.

మంజూరు అయిన ఎల్ ఓ సి పత్రాలను మాజీ మంత్రి మరియు వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు బాధితుల కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు.

ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.

# గురుకుల బాలుర ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం...

## - ప్రిన్సిపాల్ పద్మావతి

రేపల్లె రాయలసీమ వర్షం న్యూస్ ప్రతినిధి 18..02 26

రేపల్లె నియోజకవర్గం లోని నిజాంపట్నం మండల కేంద్రంలోని నిజాంపట్నం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలురు కాలేజీలో 2026 27 విద్యా సంవత్సరానికి గాను ఐదో తరగతి ఇంటర్ ఎంపీసీ బైపీసీ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పావులూరి పద్మావతి తెలిపారు శనివారం ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఐదవ తరగతిలో 80 సీట్లు ఇంటర్లో ఎంపీసీ 40 బైపిసి 40 సీట్లు అందుబాటులో ఉన్నాయని ఆమె వెల్లడించారు



అర్హత గల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు

దరఖాస్తు ప్రక్రియ కు ఈనెల 19వ తేదీ చివరి రోజు అని . ప్రవేశ పరీక్షలు మార్చి 1 2 తేదీలలో జరుగుతాయని ఆమె తెలిపారు దరఖాస్తు ఫీజు కేవలం 100 రూపాయలు ఎంపికైన విద్యార్థులకు గురుకులంలో ఉచిత విద్య వసతి భోజనము పుస్తకాలు యూనిఫామ్ వంటి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఆమె తెలిపారు మరిన్ని వివరాలకు 94 90 45 0 0 44 నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు

# డ్రగ్స్‌ను అరికట్టడంలో కూటమి ప్రభుత్వం విఫలమైంది

మదనపల్లెలో ఏడేళ్ల బాలికపై జరిగిన హత్యాచారం అత్యంత దారుణమని, గంజాయి మత్తులో ముక్కుపచ్చలారని పసిబిడ్డపై జరిగిన ఈ పైశాచిక ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. ఈ దారుణ ఘటన పట్ల కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నామని, బాలిక కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాలు ఏరులై పారుతున్నాయనడానికి మదనపల్లె ఘటనే నిదర్శనమని షర్మిల ఆరోపించారు. డ్రగ్స్, గంజాయిపై డేగ కన్ను పెట్టామని, ఉక్కుపాదం మోపుతామని కూటమి ప్రభుత్వం చెప్పుకోవడమంతా ఆర్భాటమేనని విమర్శించారు. మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రభుత్వం చేస్తున్న ప్రచారమంతా తూతూ మంత్రంగానే మిగిలిపోయిందని ఆమె దుయ్యబట్టారు. ప్రభుత్వ వైఫల్యం కారణంగానే ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయని విమర్శించారు.

బాధిత బాలిక కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని షర్మిల డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పైశాచిక ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయంలో వ్యక్తిగతంగా దృష్టి సారించాలని, గంజాయి, డ్రగ్స్ సరఫరాపై ఉక్కుపాదం మోపడంతో పాటు నిరంతరం నిఘా వ్యవస్థను పటిష్ఠం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి రాష్ట్రాన్ని కాపాడటంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని షర్మిల స్పష్టం చేశారు.

# సుమన్‌ను బేషరతుగా విడుదల చేయాలి

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది పూర్తిగా అక్రమ అరెస్ట్ అని, కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న అధికార దుర్వినియోగానికి పరాకాష్ఠ అని ఆయన మండిపడ్డారు. మంచిర్యాల జిల్లాలోని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీని అడ్డదారుల్లో కైవసం చేసుకోవాలన్న దుర్మార్గపు ఆలోచనతోనే కాంగ్రెస్ ఈ కుట్రకు తెరలేపిందని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం ఇంతటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడటం సిగ్గుచేటని విమర్శించారు.ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుడు కాంగ్రెస్ పార్టీ నేతలు చేస్తున్న ఈ దుర్మార్గాలన్నింటికీ వడ్డీతో సహా చెల్లించుకోవాల్సి వస్తుందని కేటీఆర్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తుంచుకుంటే మంచిదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కేటీఆర్ స్పందిస్తూ… “క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్‌కు స్పష్టమైన మెజారిటీ ఉంది. అయినా సరే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ కలిసి దౌర్జన్యంగా దాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నారు. ఈ కుట్రలో భాగంగానే సుమన్‌పై అక్రమ కేసులు బనాయించి, ఇవాళ దుర్మార్గంగా అరెస్ట్ చేయించారు. ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలకు వ్యతిరేకంగా క్యాతన్‌పల్లి ప్రజలు సంపూర్ణ బంద్ పాటించి నిరసన తెలిపినా ఈ ప్రభుత్వానికి బుద్ధి రాలేదు“ అని విమర్శించారు.కొందరు పోలీసు అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. వారు తమ వైఖరి మార్చుకోకపోతే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అక్రమ కేసులో అరెస్ట్ చేసిన బాల్క సుమన్‌ను ప్రభుత్వం తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున ఆయన డిమాండ్ చేశారు.

# రైతు విశిష్ట నెంబర్ ఉంటేనే రైతులకి పిఎం కిసాన్ పథకం వర్తింపు

పత్తికొండ

పత్తికొండ:పత్తికొండ మండలంలో రైతు విశిష్ట నంబరు రిజిస్ట్రేషన్ కొరకు 2143 మంది రైతుల యొక్క జాబితాను అన్ని రైతు సేవా కేంద్రాలలో ప్రదర్శించడం జరిగింది. కావున ఇప్పుడు మూడో విడతగా పిఎం కి సన్నిధిలో జమ జమ చేయువాటికి తప్పనిసరి రైతు విశిష్ట నెంబరు ఉండవలసి ఉంది కావున పైన తెలిపిన రైతుల జాబితాలో ఉన్నవారు విశిష్టత నెంబర్ ని రిజిస్ట్రేషన్ చేసుకోగలరు దీనికి మీ గ్రామంలోని రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించగలరు విశిష్ట నెంబరు చేసుకొనటువంటి రైతులు కచ్చితంగా రైతు కేంద్రంలో సంప్రదించి నంబరు కొరకు రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు సహకరించగలరని తెలియజేస్తున్నాము.

అలాగే పప్పు శెనగ సాగుచేసిన రైతుల నుంచి ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు కొరకై రేపటినుండి పంట నమోదు చేసుకున్నటువంటి రైతులు ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు కొరకై రిజిస్ట్రేషన్ చేసుకోవాలని 5875 రూపాయల మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు ధర ను ప్రకటించడం జరిగినది దీనిని రైతులు గమనించి పంట నమోదు చేసుకొని సాగు చేసిన రైతులు సీఎం యాప్ నందు సమీప రైతు సేవ కేంద్రం సిబ్బందితో ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు కొరకై రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేసుకోవలెను మండలంలో అన్ని రైతు సేవా కేంద్రం పరిధిలో పప్పు సెనగ 11210 ఎకరాలు విస్తీర్ణం సాగు చేయడం జరిగినది

కావున ప్రభుత్వం అందించే మద్దతు ధరకు కొనుగోలు కొరకు రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోగలరని తెలియజేస్తున్నాము.

రైతులు దీనిని గమనించి ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేసుకునే రైతులు రైతు సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో ఏ వెంకటరాముడు మండల వ్యవసాయ అధికారి మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు రియాజ్ భాషా రుక్సానా పాల్గొన్నారు.



# బొత్స సత్యనారాయణ పట్టు కోల్పోయారు: నారా లోకేశ్

దీంతో మండలి విపక్ష నేత, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. “టీటీడీలో ఇందాపూర్, హెరిటేజ్ నెయ్యి సరఫరాపై చర్చించాల్సిన అవసరం ఉంది. అసెంబ్లీలో ఈ వ్యవహారంపై చంద్రబాబు అబద్ధాలు చెబుతున్నారు. అందుకే మండలిలో చర్చకు మేము డిమాండ్ చేస్తున్నాం” అన్నారు.బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలపై మంత్రి నారా లోకేశ్ అసెంబ్లీ లాబీలో నిర్వహించిన చిట్ చాట్‌లో స్పందించారు. “శాసనమండలిలో ఉన్న వైసీపీ సభ్యులపై బొత్స సత్యనారాయణ పట్టు కోల్పోయారు. వైసీపీ నుంచి ఇద్దరు ఎమ్మెల్సీలు వేర్వేరుగా వాయిదా తీర్మానాలు ఇచ్చారు. ఒకరు లడ్డూ కల్తీపై చర్చించాలని, మరొకరు ఇందాపూర్ డెయిరీపై చర్చించాలని అడిగారు. ఈ ఇద్దరు ఎమ్మెల్సీల్లో ఎవరు పైచేయి సాధిస్తారో చూడాలి” అని వ్యాఖ్యానించారు.

# ఆకాశంలో నెలవంక దర్శనం.. నేటి నుండి రంజాన్ నెలఉపవాస దీక్షలు ప్రారంభం..

## రేపల్లె నియోజకవర్గం గవర్నమెంట్ హాజీ ఖాజీ సయ్యద్ తయ్యాబ్ అహ్మద్

రేపల్లె ప్రతినిధి 18 2 26బిప్రపంచ వ్యాప్తంగా ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం అయిందని రేపల్లె నియోజకవర్గం గవర్నమెంట్ హాజీ ఖాజీ సయ్యద్ తయ్యాబ్ అహ్మద్ తెలిపారు. అనంతరం మాట్లాడుతూ

రంజాన్ మాసం దాదాపు 31 ఏళ్ల తర్వాత ఫిబ్రవరిలో ప్రారంభం అయ్యింది . గతంలో 1995 ఫిబ్రవరి 1వ తేదీన రంజాన్ మాసం మొదలైంది. అప్పటి నుంచి ఇప్పుడే మళ్లీ ఫిబ్రవరిలో రంజాన్ మాసం ప్రారంభం కావడం విశేషం. రంజాన్ మాసం ప్రారంభం అయ్యిందంటే చాలు ముస్లింలందరూ ఉపవాస దీక్షలను ప్రారంభిస్తారు. ఫార్సీలో ఉపవాసాన్ని రోజా అని అంటారు. ఈ ఏడాది పవిత్ర మాసం ఫిబ్రవరి 19 నుండి ప్రారంభం ఉదయం సెహ్రీతో ప్రారంభమవుతుంది. సాయంత్రం ఇఫ్తార్ తో ఉపవాసాన్ని విరమిస్తారు.

ఉపవాస దీక్షలు ఎందుకంటే

ఉపవాసం అంటే దేవుడి కోసం ప్రాపంచిక సుఖాలను వదిలేయడం అని అర్థం. ఉపవాస దీక్ష అంటే తపస్సు చేయడం వంటిదని ముస్లిం పెద్దలు చెబుతారు. ఒక వ్యక్తి తమ కోరికలను, ఆహారం వంటి వాటిని త్యాగం చేసి దేవుడిపై పూర్తిగా శ్రద్ధ వహించడం. అంటే బయటి ప్రపంచానికి దూరంగా ఉంటూ అంతర్గత ఆధ్యాత్మిక ప్రపంచానికి దగ్గరగా చేరుకోవడం. అంతేకాదు ప్రతి వ్యక్తిలో ఉన్న అజ్ఞానం



తొలగించుకుని జ్ఞానం అనే వెలుగులోకి వెళ్లడం. రంజాన్ నెల ప్రత్యేకతల గురించి వివరించారు నియోజకవర్గ సోదరి సోదరులకు రంజాన్ నెల శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సయ్యద్ సుహేబ్, సయ్యద్ హన్ఫి జా హెద్ హాఫిజ్, ఆలీమ్ లు పాల్గొన్నారు

# తీర ప్రాంత గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారులు ప్రజాప్రతినిధులు తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలి....

-బిజెపి నాయకులు పిన్ని సాంబశివరావు

రేపల్లె నియోజకవర్గం

గత కొంత కాలం గా బాపట్ల జిల్లా లో 90 గ్రామాలను పరిశీలించాను.దానిలో కొన్ని గ్రామాలను ప్రజలు పడుతున్న ఇబ్బందులును ప్రజల దగ్గరికి వెళ్లి తెలుసుకొని ప్రసార మాధ్యమాల్లో ను సంబంధిత అధికారులకు అందించడం జరిగింది. అని బిజెపి సీనియర్ నాయకులు పిన్ని సాంబశివరావు మీడియాకు తెలిపారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలతో కలిసి మాట్లాడుతూ కొన్ని ప్రాంతాలలో ప్రజలు నాకు అర్జీ రూపంలో కొంత మంది ప్రజలు ఇవ్వటం జరిగింది.దానిలో ముఖ్యమైన సమస్యలు కొన్ని నన్ను బాగా భాద పెట్టాయి. కొన్ని ఏరియా లో బర్రెలగ్రౌండ్ (స్మశానం ) లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయి అని మా దృష్టికి వచ్చాయి.తీరప్రాంతం బాపట్ల జిల్లా కావడం తుఫాన్ షెల్టర్ లు ఎన్నో ఉన్నాయి.కానీ అవి చాలా వరకు శిథిలావస్థకు వచ్చి ఉన్నాయి. కొన్ని మరమత్తులు చేయవలసి ఉన్నాయి.తీర ప్రాంతంలో తుఫాన్ లు ఎక్కువ గా వస్తాయి కాబట్టి తుఫాన్ సెంటర్ లను ఎప్పటికప్పుడు పరిశీలించి దీనిమీద అధికారులు చర్యలు తీసుకోవాలని సాంబశివరావు కోరారు

# 18 మంది సబ్ రిజిస్ట్రార్లకు జిల్లా రిజిస్ట్రార్లుగా పదోన్నతి

బాపట్ల జిల్లా ఇన్చార్జి

రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖలో18 మంది సబ్ రిజిస్ట్రార్లకు జిల్లా రిజిస్ట్రార్లుగా పదోన్నతి లభించింది. వీరికి పోస్టింగులు ఇస్తూ రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఎం.పార్వతి (పార్వతీ పురం మన్యం జిల్లా)
బి.అశోక్ (నంద్యాల జిల్లా)
పి. శ్రీనివాసరావు (బాపట్ల)
పీవీవీ దుర్గాప్రసాద్ (ఎన్టీఆర్)
జి. శ్రీరామ్కుమార్ (తిరుపతి)
జి.శివయ్య (పశ్చిమగోదావరి)
సి. కుమారస్వామిరెడ్డి (శ్రీకాకుళం)
బి. విజయ భాస్కర్ (చిత్తూరు)
ఎం.సూర్యనారాయణ (ఏఐజీ- ఐజీ కార్యాలయం)
ఎం.రవిజోసెఫ్ (శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు)
ఎస్కే ప్రవీణ్ బాబు (కర్నూలు ఎంవి & ఏ)
బి. ప్రసన్న లక్ష్మి (ఏఐజీ-ఐజీ కార్యాలయం)
పీవీ రమా పతిరావు (ఏలూరు)
సీహెచ్ నరసింహమూర్తి (అల్లూరి సీతారామరాజు)
కె.ప్రసాదరావు (కాకినాడ) వై.
బర్ఘూరి (కర్నూలు)
కె.జగన్మోహన్రావు (తూర్పుగోదావరి)
ఎస్.మోహనరావు (విజయనగరం) లను జిల్లా రిజిస్ట్రార్లుగా నియమించారు.

# నివాసాల మధ్య ఉన్న స్మశాన వాటికను ఊరికి దూరంగా ఏర్పాటు చేయాలి

## - గ్రామస్తులు తాసిల్దార్ కు వినతి

రేపల్లె

రేపల్లె మండలం కైతేపల్లి హరిజనవాడ గ్రామంలో నివాసాల మధ్య ఉన్న స్మశాన వాటికను ఊరికి దూరంగా ఏర్పాటు చేయాలని కోరుతూ కైతేపల్లి గ్రామ హరిజనవాడ ప్రజలు స్థానిక మండల రెవెన్యూ అధికారి శ్రీనివాస రావుకు వినతి పత్రం అందజేశారు దీనివలన ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉన్నదని అందువలన స్మశాన వాటికను ఊరికి దూరంగా ఏర్పాటు చేయాలని అదేవిధంగా గ్రామంలో త్రాగునీటి సమస్యను రహదారుల సమస్యను పరిష్కరించాలని కోరుతూ గ్రామ ప్రజలు సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎం ఆంజనేయులు ఎన్ చిరంజీవి కృపాదానం సురేష్ ఎం రామారావు ప్రభాకర్ రావు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# భారత్‌కు ఇది చరిత్రాత్మక సమయం:

భారతదేశం ఒక గొప్ప సాంకేతిక పరివర్తనకు నాంది పలుకుతోందని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కీలక పాత్ర పోషించనుందని ఆల్ఫాబెట్, గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ అన్నారు. ప్రస్తుత దశను పరివర్తన సమయంగా ఆయన అభివర్ణించారు. బుధవారం ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, "ఇది టెక్నాలజీ, ఆవిష్కరణలు, మరియు ఏఐ విస్తృత వినియోగంతో నడిచే ఒక దశాబ్ద కాలపు మార్పుకు నాందిలా అనిపిస్తోంది" అని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా లబ్ధి పొందేందుకు భారతదేశం ప్రత్యేకమైన స్థితిలో ఉందని, అయితే ఈ అవకాశంతో పాటు గొప్ప బాధ్యత కూడా ఉంటుందని సుందర్ పిచాయ్ నొక్కిచెప్పారు. ఏఐ పరిశోధనలలో బలమైన పెట్టుబడులు పెట్టాలని, దాని వినియోగాన్ని అన్ని రంగాలకు విస్తరించాలని ఆయన సూచించారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ, ఆర్థిక వ్యవస్థలోని ప్రతి విభాగానికి ఏఐ ప్రయోజనాలు చేరేలా పునాది స్థాయి నిర్మాణం జరగాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు. గత కొన్నేళ్లుగా భారత్ డిజిటల్ రంగంలో అద్భుతమైన పురోగతి సాధించిందని పిచాయ్ ప్రశంసించారు. "భారతీయ వినియోగదారులు వాయిస్ ఆధారిత, ఇమేజ్ ఆధారిత సెర్చ్‌లను ప్రపంచంలోనే అత్యధికంగా స్వీకరిస్తున్నారు. ఇది దేశ ప్రజలు కొత్త టెక్నాలజీలను ఎంత వేగంగా అందిపుచ్చుకుంటున్నారో చూపిస్తోంది," అని ఆయన తెలిపారు. గూగుల్ ఏఐ టూల్ 'జెమినై'కి భారతదేశం అతిపెద్ద మార్కెట్లలో ఒకటిగా నిలవడం, ఇక్కడి వినియోగదారులలో ఏఐ పట్ల పెరుగుతున్న ఆసక్తిని ప్రతిబింబిస్తోందని అన్నారు. ఈ పర్యటనలో భాగంగా, సుందర్ పిచాయ్ ప్రధాని నరేంద్ర మోదీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఏఐ రంగంలో భారత్ సాధిస్తున్న పురోగతి, దేశంలోని ప్రతిభావంతులైన విద్యార్థులు, నిపుణులతో గూగుల్ ఎలా కలిసి పనిచేయగలదనే అంశాలపై వారు చర్చించారు. ఈ భేటీపై ప్రధాని మోదీ స్పందిస్తూ, ఏఐ రంగంలో ప్రభుత్వం, గూగుల్ మధ్య సహకారాన్ని మరింతగా పెంచుకునే అవకాశాలపై పిచాయ్‌తో ఫలవంతమైన చర్చలు జరిపినట్లు తెలిపారు. భవిష్యత్ సాంకేతిక ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయాల్సిన అవసరాన్ని కూడా పిచాయ్ ప్రస్తావించారు. పాఠశాల విద్యార్థులలో చిన్న వయసు నుంచే ఆవిష్కరణ, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో 'అటల్ టింకరింగ్ ల్యాబ్స్'తో కలిసి గూగుల్ పనిచేస్తోందని, తరగతి గదుల్లోకి రోబోటిక్స్, కోడింగ్‌ను తీసుకువెళుతున్నామని వివరించారు. సరైన పెట్టుబడులు, విధానాలు అమలు చేస్తే, భారతదేశ సమగ్ర అభివృద్ధికి, దీర్ఘకాలిక పరివర్తనకు ఏఐ ఒక శక్తివంతమైన సాధనంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## 27 ప్రాజెక్టులు, రూ.29,021 కోట్ల పెట్టుబడులకు

# సీఎం చంద్రబాబు ఆమోదం

ఈ కీలక సమావేశానికి మంత్రులు నారా లోకేశ్, అనగాని సత్యప్రసాద్, టీజీ భరత్, పి.నారాయణ, కె.అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్ధన్ రెడ్డి, కందుల దుర్గేశ్, వాసంశెట్టి సుభాష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సహా పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఐటీ, విద్యుత్, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, మౌలిక వసతులు, పరిశ్రమల రంగాల్లో ఈ కొత్త ప్రాజెక్టులు కొలువుదీరనున్నాయి.

ప్రాజెక్టుల పురోగతిపై ప్రతినెలా సమీక్ష

ప్రభుత్వం ఆమోదం తెలిపిన తర్వాత కూడా ప్రాజెక్టులు క్షేత్రస్థాయిలో ముందుకు సాగకపోవడంపై సీఎం అసహనం వ్యక్తం చేశారు. ఇకపై ప్రతీ నెలా ప్రాజెక్టుల పురోగతిపై తాను స్వయంగా సమీక్ష నిర్వహిస్తానని చంద్రబాబు స్పష్టం చేశారు. ఒప్పందాలు కుదుర్చుకున్న సంస్థల యాజమాన్యాలతో అధికారులు నిరంతరం టచ్‌లో ఉంటూ, వారికి కావాల్సిన సహకారం అందించి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. గూగుల్, ఆర్సెల్లార్ మిట్టల్, బీపీసీఎల్ వంటి మెగా ప్రాజెక్టుల ఏర్పాటుకు ఎలాంటి ఆటంకాలు ఉండకూడదని తేల్చిచెప్పారు.

భూ కేటాయింపులు పొంది కూడా నిర్ణీత సమయంలో పనులు ప్రారంభించని సంస్థలతో చర్చలు జరపాలని, వారు ముందుకు రాకపోతే భూములను వెనక్కి తీసుకోవడానికి కూడా వెనుకాడవద్దని ముఖ్యమంత్రి గట్టిగా హెచ్చరించారు. దీనిపై మంత్రుల కమిటీ దృష్టి సారించి అవసరమైతే అనుమతులు రద్దు చేయాలని సూచించారు.

రాష్ట్రంలో మరిన్ని సెమీ కండక్టర్ ప్రాజెక్టులను ఆకర్షించేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అలాగే సొంత భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసేవారికి అదనపు ప్రయోజనాలు అందించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకునేలా ఎన్నారైలను పెద్దఎత్తున ఆహ్వానించాలని కూడా ఆయన నిర్దేశించారు.

పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్‌పై ప్రత్యేక దృష్టి

రాష్ట్ర పర్యాటక రంగాన్ని విశాఖ, అమరావతి, తిరుపతి రీజియన్లుగా విభజించి అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. సూర్యలంక, పోలవరం, పులికాట్, గండికోట, శ్రీశైలం, మదనపల్లి, హార్సిలీ హిల్స్ వంటి ప్రాంతాల్లో క్లస్టర్లు ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకట్టుకునేలా షాపింగ్ మాల్స్, హోటళ్లు నిర్మించాలని అన్నారు. విశాఖలో నిర్మించ తలపెట్టిన 'భారత్ మండపం' దేశంలోనే అత్యుత్తమ కన్వెన్షన్ సెంటర్‌గా, ఒక ఐకానిక్‌గా నిలిచిపోవాలని ఆకాంక్షించారు.

రాష్ట్రంలో 50 వేల హోటల్ రూములు లక్ష్యంగా పెట్టుకోవాలని, హెల్త్ టూరిజం, స్పోర్ట్స్ సిటీ, క్రియేటివ్ సిటీ వంటివి నెలకొల్పాలని అన్నారు. తిరుపతిని ఒక 'మ్యారేజ్ డెస్టినేషన్'గా తీర్చిదిద్దాలని, ఫుడ్ ప్రాసెసింగ్‌లో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని సూచించారు. ఆక్వా రంగంలో విలువ జోడింపు ద్వారా అమెరికాకు ఎగుమతులు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు.

యువతకు లభించిన ఉద్యోగాల వివరాలను 'నైపుణ్యం పోర్టల్'లో నమోదు చేసి, ఇంకా ఎన్ని ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయో రియల్ టైమ్‌లో అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. త్వరలోనే కొత్త వేర్ హౌసింగ్ పాలసీని తీసుకురావాలని, ప్రధాన నగరాల్లో ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల సంఖ్యను పెంచాలని కూడా సీఎం సూచించారు. ఇప్పటివరకు జరిగిన 15 ఎస్ఐపీబీ సమావేశాల ద్వారా రాష్ట్రానికి మొత్తం రూ.9,03,726 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించగా, వాటి ద్వారా 8,58,082 ఉద్యోగాలు వస్తాయని అధికారులు తెలిపారు.

15వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదం పొందిన ప్రాజెక్టుల వివరాలు:

1.యశస్వ పవర్ ఎల్ఎల్‌పీ: శ్రీ సత్యసాయి జిల్లాలో సోలార్ విద్యుత్ పార్క్, రూ.1,200 కోట్ల పెట్టుబడి, 690 మందికి ఉద్యోగాలు.

2.క్రోమా ఆటార్ ఇంటర్నేషనల్: పల్నాడు జిల్లాలో కంప్రెస్డ్ బయోగ్యాస్, రూ.2,000 కోట్ల పెట్టుబడి, 5,000 మందికి ఉద్యోగాలు.

3.క్లీన్ రెన్యూవబుల్ ఎనర్జీ హైబ్రీడ్ ట్వెల్వ్ ప్రైవేట్ లిమిటెడ్: అనంతపురం జిల్లాలో పవర్ ప్రాజెక్టు, రూ.1,391 కోట్ల పెట్టుబడి, 200 మందికి ఉద్యోగాలు.

4.క్లీన్ రెన్యూవబుల్ ఎనర్జీ హైబ్రీడ్ థర్టీన్ ప్రైవేట్ లిమిటెడ్: అనంతపురం జిల్లాలో పవర్ ప్రాజెక్టు, రూ.1,391 కోట్ల పెట్టుబడి, 200 మందికి ఉద్యోగాలు.

5.రెన్యూ ఫోటో వోల్టాయిక్స్ ప్రైవేట్ లిమిటెడ్: కర్నూలు జిల్లాలో సోలార్ హైబ్రీడ్ ప్రాజెక్టు, రూ.1,461 కోట్ల పెట్టుబడి, 500 మందికి ఉద్యోగాలు.

6.ఎన్టీపీసీ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్: కర్నూలు జిల్లాలో సోలార్ పవర్ ప్రాజెక్టు, రూ.4,500 కోట్ల పెట్టుబడి, 3,100 మందికి ఉద్యోగాలు.

7.అడ్వాన్స్డ్ సిస్టమ్స్ ప్యాకేజ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్: విశాఖలో సెమీకండక్టర్ ప్రాజెక్టు, రూ.2,387.81 కోట్ల పెట్టుబడి, 1,000 మందికి ఉద్యోగాలు.

8.కంపాస్ ఎంటర్ ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్: తూర్పు గోదావరి జిల్లాలో పర్యాటక ప్రాజెక్టు, రూ.101.28 కోట్ల పెట్టుబడి, 150 మందికి ఉద్యోగాలు.

9.ఆకేసియా హోటల్స్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్: గుంటూరు జిల్లాలో పర్యాటక ప్రాజెక్టు, రూ.330 కోట్ల పెట్టుబడి, 372 మందికి ఉద్యోగాలు.

10. వీరాంజనేయ హాస్పిటాలిటీ: విశాఖ రుషికొండలో పర్యాటక ప్రాజెక్టు, రూ.89.32 కోట్ల పెట్టుబడి, 150 ఉద్యోగాలు.

11. అక్షయ హోటల్స్ అండ్ రిసార్ట్స్: బాపట్ల జిల్లాలో టూరిజం ప్రాజెక్టు, రూ.54.02 కోట్ల పెట్టుబడి, 80 మందికి ఉద్యోగాలు.

12. ఎకో ఐఎస్ఎల్ఈ రిసార్ట్స్: అల్లూరి జిల్లాలో పర్యాటక ప్రాజెక్టు, రూ.262.87 కోట్లు, 500 మందికి ఉద్యోగాలు.

13. సైబర్ సిటీ బిల్డర్స్ & డెవలపర్స్, దివ్యశ్రీ హోల్డింగ్స్ కన్సార్షియం: తిరుపతిలో పర్యాటక ప్రాజెక్టు, రూ.1,226.32 కోట్ల పెట్టుబడి, 1,500 మందికి ఉద్యోగాలు.

14. కేపీసీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్: విశాఖలో టూరిజం ప్రాజెక్టు, రూ.280.51 కోట్ల పెట్టుబడి, 310 మందికి ఉద్యోగాలు.

15. రుషికొండ బీచ్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్: విశాఖలో పర్యాటక ప్రాజెక్టు, రూ.424.20 కోట్ల పెట్టుబడి, 450 మందికి ఉద్యోగాలు.

16. ఎస్వీఎస్ కనస్ట్రక్షన్స్: పర్యాటక ప్రాజెక్టు, రూ.104 కోట్ల పెట్టుబడి, 300 మందికి ఉద్యోగాలు.

17. రాధికా వెజిటబుల్ ఆయిల్స్ లిమిటెడ్: విజయనగరం జిల్లాలో పామాయిల్ ప్రాసెసింగ్ యూనిట్, రూ.240 కోట్ల పెట్టుబడి, 304 మందికి ఉద్యోగాలు.

18. హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్: తిరుపతి జిల్లా చంద్రగిరిలో మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్, రూ.209.68 కోట్ల పెట్టుబడి, 35 మందికి ఉద్యోగాలు.

19. ఏసీఈ ఇంటర్నేషనల్ లిమిటెడ్: చిత్తూరు జిల్లాలో డైరీ ప్రాసెసింగ్ యూనిట్, రూ.786.15 కోట్లు, 1,000 మందికి ఉద్యోగాలు.

20. వారీ ఎనర్జీ స్టోరేజ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్: అనకాపల్లి జిల్లాలో లిథియం అయాన్ సెల్స్ గిగా ఫ్యాక్టరీ, రూ.8,175 కోట్ల పెట్టుబడి, 3,000 మందికి ఉద్యోగాలు.

21. సిగాచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్: కర్నూలు జిల్లాలో సింథటిక్ ఆర్గానిక్ కెమికల్స్, రూ.314.66 కోట్లు, 780 మందికి ఉద్యోగాలు.

22. నాన్ గ్రీన్ మెట్ ప్రైవేట్ లిమిటెడ్: నాయుడుపేటలో లిథియం అయాన్ బ్యాటరీ ప్రాసెసింగ్ యూనిట్, రూ.1,366 కోట్లు, 340 మందికి ఉద్యోగాలు.

23. బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్: అనకాపల్లి జిల్లాలో ఎండీఎఫ్ బోర్డు తయారీ యూనిట్, రూ.58.19 కోట్లు.

24. సిరి బయోనిక్స్ ప్రైవేట్ లిమిటెడ్: ఎన్టీఆర్ జిల్లాలో పౌల్ట్రీ, ష్రింప్, ఫిష్ ప్రాసెసింగ్ యూనిట్, రూ.37 కోట్ల పెట్టుబడి, 74 మందికి ఉద్యోగాలు.

25. సిరి బయోనిక్స్ ప్రైవేట్ లిమిటెడ్: శ్రీ సత్యసాయి జిల్లాలో పౌల్ట్రీ, ష్రింప్, ఫిష్ ప్రాసెసింగ్ యూనిట్, రూ.22 కోట్ల పెట్టుబడి, 37 మందికి ఉద్యోగాలు.

26. ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ లిమిటెడ్: నెల్లూరు జిల్లాలో డిఫెన్స్ ఎక్స్‌ప్లోజివ్స్ తయారీ యూనిట్, రూ.500 కోట్ల పెట్టుబడి, 2,050 మందికి ఉద్యోగాలు.

27. స్కై స్టోరేజ్ లిమిటెడ్: విశాఖ జిల్లాలో వేర్ హౌసింగ్, లాజిస్టిక్స్ యూనిట్, రూ.106 కోట్ల పెట్టుబడి, 285 మందికి ఉద్యోగాలు.

## రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల.

రాజ్యసభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. తెలంగాణలోని రెండు స్థానాలు సహా 10 రాష్ట్రాల్లో 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నెల 26వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్, మార్చి 16న ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపింది. తెలంగాణ నుంచి సురేశ్ రెడ్డి, అభిషేక్ సింఘ్వీలతో పాటు 37 మంది పదవీ కాలం ఏప్రిల్ నెలతో ముగియనుంది. మహారాష్ట్రలో 7, ఒడిశా 4, తమిళనాడు 6, పశ్చిమ బెంగాల్ 5, అసోం 3, బీహార్ 5, ఛత్తీస్‌గఢ్ 2, హర్యానా 2, హిమాచల్ ప్రదేశ్ 1, తెలంగాణలో 2 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 26న నోటిఫికేషన్ విడుదల, మార్చి 5 నామినేషన్ దాఖలు చేయడానికి చివరి గడువు, మార్చి 16న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్, అదేరోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు నిర్వహిస్తారు.

## కల్తీ నెయ్యి అంశంపై చర్చకు సిద్ధం...

తిరుమల లడ్డూలోని కల్తీ నెయ్యి వ్యవహారంపై సభలో చర్చించాలని వైసీపీ పట్టుబడుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో హోం మంత్రి అనిత మాట్లాడుతూ కల్తీ నెయ్యి వ్యవహారంపై అసెంబ్లీలో చర్చకు తాము సిద్ధమని అన్నారు. చర్చకు ఆధారాలతో రావాలని వైసీపీకి సవాల్ విసిరారు. ప్రజాహితం కోసం ఎలాంటి చర్చలకైనా తాము సిద్ధమని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ ఆమె ఈ మేరకు సవాల్ విసిరారు. అది నెయ్యి కాదు, రసాయనాల మిశ్రమమని సిట్ రిపోర్ట్ తేల్చిందని తెలిపారు. చర్చకు సిద్ధమని సభలోనే మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారని గుర్తుచేశారు. దేవుడంటే వైసీపీ సభ్యులకు భక్తిభావం లేదని... పాల సేకరణ కూడా లేని సంస్థకు నెయ్యి సరఫరా కాంట్రాక్టును ఇచ్చారని అనిత మండిపడ్డారు. ఆ నెయ్యిలో ఎలాంటి రసాయనాలు కలిపారో కూడా సభలో చర్చిద్దామని అన్నారు. గతంలో పింక్ డైమండ్ పేరుతో సభా సమయాన్ని వృథా చేశారని... అధికారుల విచారణలో అసలు పింక్ డైమండే లేదని తేలిందని చెప్పారు. వేంకటేశ్వరస్వామితో పెట్టుకోవద్దని హెచ్చరించారు. సాక్షి పేపర్ రాసే విషయాలనే వైసీపీ నేతలు మాట్లాడుతుంటారని అనిత దుయ్యబట్టారు. వైసీపీ హయాంలో యాడ్స్ రూపంలో సాక్షికి రూ. 600 కోట్ల ప్రజాధనాన్ని చెల్లించారని విమర్శించారు. మదనపల్లి చిన్నారి హత్య కేసు నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నాడని... తప్పు చేశాడు కాబట్టే మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు

## తిరుమల లడ్డూపై శాసనమండలిలో చర్చించాలి

ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వంపై ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణ తీవ్ర విమర్శలు గుప్పించారు. మండలి మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ... తిరుమల లడ్డూ తయారీకి వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని అసత్య ప్రచారం చేస్తున్నారని, సీబీఐ దర్యాప్తులో ఎలాంటి కొవ్వు లేదని తేలిందని ఆయన అన్నారు.
"ఇందాపూర్ ద్వారా దోచుకోవాలనేది చంద్రబాబు దుర్బుద్ధి. హోంమంత్రి వచ్చి ఏదేదో మాట్లాడుతున్నారు. మేం కూడా వాస్తవాలు తేల్చాలనే తిరుమల లడ్డూపై మండలిలో చర్చిద్దామని కోరుతున్నాం. ఇందాపూర్‌తో హెరిటేజ్ సంస్థ చీకటి ఒప్పందం చేసుకుంది. సభలో బడ్జెట్‌తో పాటు ఇందాపూర్, హెరిటేజ్‌పై చర్చించాల్సిందే" అని బొత్స అన్నారు. తాము చెబుతున్న దాంట్లో అవాస్తవాలు ఉంటే వాస్తవాలను తేల్చడానికి చర్చకు రావాలని బొత్స సవాల్ విసిరారు. ఆధారాలతో సహా తాము నిరూపిస్తామని చెప్పారు. రూ.320కి కొనుగోలు చేసే నెయ్యిని రూ.700కి పెంచడం వెనుక ఉన్న కారణం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు చిత్తశుద్ధి ఉంటే చర్చకు రావాలని అన్నారు. వీళ్లు చేస్తున్న దోపిడీని బీజేపీ నేతలు సమర్థిస్తారా? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వానికి అధికారంలో ఉండే నైతికత లేదని అన్నారు. గతంలో తిరుమల లడ్డూ ఇస్తే భక్తులు కళ్లకు అద్దుకుని తినేవారని, ఇప్పుడు లడ్డూ ఇస్తే పరిశీలించి చూసి తింటున్నారని బొత్స చెప్పారు. మంత్రి నారా లోకేశ్ తెలిసీ తెలియక మాట్లాడుతున్నారని విమర్శించారు. తాము పట్టుకోల్పోయామనే భావనలో ఆయన ఉంటే ఉండనివ్వాలని... తమకు ఎలాంటి నష్టం లేదని అన్నారు

## కూటమి ప్రభుత్వంపై పోరాటం ఆగదు

"నన్ను 18 రోజులు జైల్లో పెడితే భయపడతానని చంద్రబాబు, లోకేశ్ అనుకున్నారేమో. కానీ, ఈ అంబటి రాంబాబు ఎవరికీ భయపడే ప్రశ్నే ఉద్భవించదు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చినప్పుడే జైల్లో ఉండటానికి సిద్ధపడ్డాను. నన్ను జైల్లో పెట్టాలని వారు ఎప్పటినుంచో ప్రయత్నిస్తున్నారు, ఇప్పుడు అవకాశం దొరికింది, లోపల పెట్టారు. కానీ కాలం మళ్లీ తిరిగొస్తుంది. వారు చేసిన పాపానికి మూల్యం చెల్లించక తప్పదు" అని అంబటి హెచ్చరించారు. జైలు తనలో మరింత కసిని, పట్టుదలను పెంచిందని, ఒక్క అడుగు కూడా వెనక్కి వేసే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. దాడి వెనుక చంద్రబాబు, లోకేశ్ తన ఇంటిపై జరిగిన దాడి ఘటనను పూర్తిగా చంద్రబాబు, లోకేశ్ పర్యవేక్షించారని అంబటి రాంబాబు తీవ్ర ఆరోపణలు చేశారు. "సుమారు ఏడు గంటల పాటు నా ఇంటిపై దుండగులు దాడి చేస్తుంటే పోలీసులు అక్కడే ఉన్నారు. వారి సమక్షంలో, వారి రక్షణలోనే ఈ దాడి జరిగింది. నన్ను రక్షించాల్సిన పోలీసులే 'సార్, మీరు గోడ దూకి పారిపోండి' అని చెప్పారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇది ఆటవిక రాజ్యం కాదా?" అని ఆయన ప్రశ్నించారు. దాడి చేసిన వారికి వెంటనే బెయిల్ వచ్చిందని, బాధితుడినైన తనకు మాత్రం 18 రోజుల తర్వాత బెయిల్ లభించిందని అన్నారు. తన భార్యాబిడ్డలను, మనవళ్లను భయభ్రాంతులకు గురిచేశారని, తనను చంపడానికి కూడా ప్రయత్నించారని ఆరోపించారు.

జైల్లో సాధారణ ఖైదీగానే..

జైల్లో అధికారులు నిబంధనల ప్రకారమే వ్యవహరించారని, తాను ప్రత్యేక సౌకర్యాలు ఏవీ కోరలేదని అంబటి తెలిపారు. "జైల్లో పెట్టే ఆహారమే తిన్నాను. అది నాకు నచ్చలేదు. కానీ కలకాలం తినను కదా? బయటి భోజనం కోసం కోర్టు అనుమతి ఇవ్వలేదు. అందుకే లోపలి భోజనమే చేశాను. అందుకే కొంచెం చిక్కినట్టు ఉన్నా, ఆరోగ్యంగానే ఉన్నాను. ఎలాంటి ఇబ్బంది లేదు" అని వివరించారు.
జగన్ నాయకత్వంలోనే తన రాజకీయ ప్రస్థానం కొనసాగుతుందని, ప్రాణం ఉన్నంతవరకు ఆయన వెంటే నడుస్తానని అంబటి రాంబాబు పునరుద్ఘాటించారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా, ఎన్ని కేసులు పెట్టినా, ఎన్నిసార్లు జైల్లో పెట్టినా తాను వెనకడుగు వేయనని, ప్రజాస్వామ్యబద్ధంగా ఈ కూటమి ప్రభుత్వాన్ని కూల్చేంతవరకు తన పోరాటం ఆగదని ప్రకటించారు. రాష్ట్రంలో జరిగిన పరిణామాలపై తనకు పూర్తి సమాచారం లేదని, అన్ని విషయాలు తెలుసుకుని గుంటూరులో రేపు విలేకరుల సమావేశంలో సమగ్రంగా మాట్లాడతానని ఆయన వెల్లడించారు.

# దేవరపల్లిలో అధ్వానంగా డ్రైనేజీలు

-జాతీయ రహదారిని ముంచేత్తుతున్న మురుగునీరు

-ఇబ్బందులు పడుతున్న ప్రజలు. ప్రయాణికులు పట్టించుకోని అధికార యంత్రాంగం











విజేత దేవరపల్లి;
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి గోపాలపురం మూడు రోడ్ల సెంటర్ వద్ద పారిశుధ్యం అధ్వానంగా తయారయింది డ్రైనేజీలు సైతం ఆక్రమించుకోవడం వల్ల మురుగునీరు పారే అవకాశం లేకపోవడంతో అది జాతీయ రహదారిపై చేరడంతో ప్రజలు ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. వాటి నడి దుర్వాసన వెదజల్లడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు అధికార యంత్రాంగం. ఉన్నత స్థాయి అధికారులు ఈ సమస్యపై దృష్టి పెట్టాలని లేకుంటే మురుగునీరుతో రోగాల బారిన పడతామని ఆందోళన చెందుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి దేవరపల్లి ఆక్రమణకు గురైన డ్రైనేజీలను తొలగించి మురుగునీరు పారే విధంగా చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు

# జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో దేవరపల్లి భాష్యం విద్యార్థి ప్రతిభ



విజేత దేవరపల్లి;
ఐఐటి జెఇఇ మెయిన్స్ మొదటి సెషన్ ఫలితాల్లో దేవరపల్లికి చెందిన భాష్యం విద్యార్థి సూతాపల్లి దుర్గామల్లేష్ 99.67 పర్సంటేజ్ తో ప్రతిభకనబరిచాడని భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ పి పేరయ్య నాయుడు తెలిపారు.దేవరపల్లి భాష్యం స్కూల్లో 2024పదవతరగతి ఫలితాల్లో 588మార్కులు సాధించి గుంటూరు భాష్యం కళాశాలలో ఇంటర్ తో పాటు ఐఐటి ప్రవేశపరీక్షకు శిక్షణ పొందుతూ జాతీయ స్థాయిలో 13.5లక్షలమంది పోటీ పడిన మెయిన్స్ పరీక్షలో 99.67 పెర్సెంటైల్ తో సత్తాచాటాడని తెలిపారు.మధ్యతరగతి కుటుంబానికి చెందిన సూతపల్లి బాలబాలాజీ,నాగిని దంంపతుల రెండవ కుమారుడు దుర్గామల్లేష్ జాతీయ స్థాయిలో ర్యాంకు సాధించండంపట్ల భాష్యం స్కూల్స్ చైర్మన్ భాష్యం రామకృష్ణ,జోనల్ ఇంచార్జ్ వి ఆంజనేయులు,ఉపాధ్యాయులు హర్షం వ్యక్తంచేశారు

# "55 వయస్సు లో 5 పసిడి పతకాలు అప్పల స్వామి కైవసం...

విజేత గన్నవరం క్రీడా ప్రతినిధి,:
ఈ నెల 13,14 మరియు 15 తేదిలలో జబల్ పూర్లో జరిగిన 45 వ ఇండియా మాస్టర్స్ అథెలిటిక్స్ 55 సంవత్సరాల పురుషుల పరుగు పందెం విభాగం లో 100మీటర్లో బంగారు పతకం ,400మీటర్లో బంగారు పతకం మరియు 800 మీటర్లో బంగారు పతకం అలాగే రిలే 4×100మీటర్లో బంగారు పతకం , 4×400 మీటర్లో బంగారు పతకం మొత్తం 5 విభాగలలో 5బంగారు పతకాలను కృష్ణా జిల్లా కైకలూరు మండలం, ఆటపాక నిమ్మగడ్డ నాగభూషణం ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేయుచుమ్న చీపుళ్ళ అప్పలస్వామి సాధించారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి వినోద , పాఠశాల విద్యా కమిటి చైర్మన్ బషీర్ మరియు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది వీరిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేసారు.యాభై ఐదేళ్ల వయస్సు లో వరుసగా 5 పసిడి పతకాలు కైవసం చేసుకున్న అప్పల స్వామి ని ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ సంఘం కార్యదర్శి కె పి రావు, సంయుక్త కార్యదర్శి ధనియాల నాగరాజు అభినందించారు.

# క్రీడామైదానంలో విద్యార్థులతో స్పోర్ట్స్ మీట్



రామసముద్రం పిబ్రవరి 18 విజేత రామసముద్రం మండల కేంద్రంలోని హెచ్ పి పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న క్రీడా మైదానంలో బుధవారం విద్యార్థులకు స్పోర్ట్స్ మీట్ నిర్వహించిన బ్లూమింగ్ రోజస్ పాఠశాల కరస్పండెట్ శశికళ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిలుగా డాక్టర్ ప్రత్యూష, విశ్రాంతి మున్సిపల్ కమీషనర్ ఆనందరావు ఏ ఎస్సై హిమాచలపతి,పోలీస్ శ్రీనివాసులు, సాఫ్ట్ వేర్ కుమార్ నాయుడు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి విద్యా ర్థులతో ఆటల పోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్నాముఖ్య అతిధులు మాట్లాడుతూ విద్యార్థులకు మానసిక ఉల్లాసానికి క్రీడాలు ఎంతో అవసరమని, యోగ వల్ల మేధో శక్తి పెరుగుతుందని, విద్యార్థులు ఉల్లాసంగా ఉంటారని,పిల్లలకు ఆటలు పెట్టడంతో పిల్లలు చదువు తో పాటు జ్ఞానం పెరుగుతుందన్నారు, ప్రతి ఒక్కరూ ఉదయం యోగ చేస్తే శరీరంలో మార్పులు వస్తాయని ఆటల్లో గెలిపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశ్రాంతి మున్సిపల్ కమిషనర్ ఆనందరావు, డాక్టర్ ప్రత్యూష,ఏ ఎస్సై హిమాచలపతి, శ్రీనివాసులు,శశికళ, ఏకాంబరం, సాఫ్ట్ వేర్ కుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

# కష్టించే కార్యకర్త కు గుర్తింపు



విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని దానికి తానే ఉదాహరణ అని ఇటీవల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ వింగ్ కార్యదర్శిగా కను పూరి ఉదయభాస్కర్ పేర్కొన్నారు. తన సేవలను గుర్తించి రాష్ట్రస్థాయి చేసిన యూత్ వింగ్ రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజాకు, పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డికి, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ కొట్టు నాగు, మాజీ డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# పరిశుభ్రత పాటించండి



విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: భోజనం సమయంలో విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని ఆర్డీవో కతీబ్ కౌసర్ భానో సూచించారు. స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు అందించే మధ్యాహ్న భోజనాన్ని ఆమె బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆమెతో పాటు తాసిల్దార్ టి రాజరాజేశ్వరి, ఆర్డిఓ కార్యాలయం డిప్యూటీ తాసిల్దార్ పోతురాజు, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రవికుమార్ ఉన్నారు.

# బిసిలకు ఆర్థిక భరోసా ఇచ్చిన బడ్జెట్

-మిన్నల్ రవి, డా.యం.ఉమేష్ రావు



శ్రీకాళహస్తి,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీల సంక్షేమం,వారి ఆర్థిక స్వావలంబన సాధనే లక్ష్యంగా పనిచేస్తున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్... బిసిలకు ఆర్థిక భరోసా ఇచ్చేలా ఉందని వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి మరియు తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు.ఆర్థిక సమర్థత,సుస్థిరతతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు వెళ్ళాలని చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోందని హర్షం వ్యక్తం చేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.3,32,205 కోట్ల భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మంత్రి పయ్యావుల కేశవ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఆర్థిక మంత్రి పైయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో బీసీ వర్గాలకు చేసిన కేటాయింపులపై హర్షం వ్యక్తం చేస్తూ 2025-26 వ ఆర్థిక సంవత్సరంలో బీసీల సంక్షేమం కోసం ప్రభుత్వం రూ.47,000 కోట్లు కేటాయించగా,అదే 2026-27 వ ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ కేటాయింపు మరింత పెంచుతూ సుమారు రూ.51,021 కోట్లు భారీగా నిధులను కేటాయించడం జరిగింది.ఈ బడ్జెట్ బీసీల సంక్షేమ చరిత్రలో ఇది ఒక చారిత్రాత్మక బడ్జెట్ అని కొనియాడారు.బీసీ సంక్షేమానికి రూ.51,021 కోట్లు బడ్జెట్
బీసీలకు వెన్నుదన్నుగా నిలిచిన కూటమి ప్రభుత్వం 2026-27 బడ్జెట్‌లో బీసీ సంక్షేమానికి రూ.51,021 కోట్లు కేటాయించిందని, అందులో ప్రత్యేకించి చేనేతలకు, నాయీ బ్రాహ్మణ సెలూన్ లకు ఉచిత విద్యుత్తును ఇస్తోంది.మద్యం షాపుల్లో కల్లుగీత కార్మికులకు మైనింగ్ లో వడ్డెరలకు రిజర్వేషన్లను ఇస్తోంది.మత్స్యకార భరోసా,ఆటో డ్రైవర్ల సేవలో వంటి ఎన్నో పథకాలు బీసీల కోసం అమలు చేస్తోందని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటయ్యే ఎంఎస్ఎం ఈ పార్కుల్లో అధిక భాగం బీసీ వర్గాల వారికి అవకాశం ఇస్తూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.సివిల్ సర్వీసెస్ పరీక్షలకు హాజరు కావాలనుకునే బీసీ వర్గాల వారికి విజయవాడలో ప్రత్యేక స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.త్వరలోనే ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు.చేపడుతున్నారని దీ.భవిష్యత్తులో నియోజకవర్గానికి ఒక లీప్ స్కూల్ ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పీఏసియస్ చైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు బాలసుబ్రహ్మణ్యం కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# గంపలగూడెం పట్టణంలో 23వ రోజు డ్రగ్స్ పై దండయాత్ర అవగాహన ర్యాలీ



విజేత, గంపలగూడెం :
మహిళా పోలీసులు చేపట్టిన సైకిల్ యాత్రకు ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు పోలీసులు మరియు తెదేపా నేతలు తోటమూల సెంటర్ లో విద్యార్థుల తో కలసి నిర్వహించిన మానవహారం డ్రగ్స్ పై దండయాత్ర సైకిల్ ర్యాలీ మెయిన్ సెంటర్ నుండి తోటమూల రింగ్ సెంటర్ వరకు ఏసీపీ వై ప్రసాదరావు సీఐ కే గిరిబాబు తహసిల్దార్ వి రాజకుమారి ఎస్సై జీ అనిల్ సిబ్బంది మరియు విద్యార్థులతో కలిసి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగు రైతు విభాగం అధ్యక్షుడు చెరుకూరి రాజేశ్వరరావు ఏయంసీ చైర్మన్ రేగళ్ళ లక్ష్మీ అనిత వీరారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు మానుకొండ రామకృష్ణ (ఎం ఆర్ కే) గంపలగూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు కాజా రవికుమార్ బూరుగు నారాయణ వేముల బాలయ్య (పి ఈ టి) గోపాలరావు భూమిశెట్టి రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.